# పాలనా సౌలభ్యం కోసమే

## ప్రత్యేక మండలాలు

- నూతన మండలాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృత సేవలు అందించాలి..
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- బోరజ్, సాత్నాల మండలాల్లోని తహసీల్దార్,
- ఎంపీడీఓ కార్యాలయాలను ప్రారంభించిన కలెక్టర్
- బాధ్యతలు స్వీకరించిన అధికారులు..



2లో


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 6 ఫిబ్రవరి 2025 | ■ 8 పేజీలు



- సర్కార్ లీకులతో పల్లెల్లో సందడి
- ప్రచారంలో మునిగిన ఆశావహులు
- రిజర్వేషన్లపై వీడని సందిగ్ధం
- ఎన్నికల సిబ్బందికి మొదలైన శిక్షణ
- బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేస్తున్న సిబ్బంది
- బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభం..
- సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తుల నిర్ణయం..
- సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలకు ఏకకాలంలో ఎన్నికలు
- ఎన్నికల పనుల్లో అధికారుల బిజీ

# 15 తర్వాత.. నోటిఫికేషన్..!

## పంచాయతీ పోరుకు రెడీ

3లో

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి







ఏడాది కాలంగా వేచి చూస్తున్న పల్లెపోరు.. మరికొద్ది రోజుల్లోనే షురూ కానుంది. సర్కార్ లీకులు.. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో 15 రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం కనిపిస్తోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి.. 2025 ఫిబ్రవరి 2వ తేదీతో ఏడాది ముగిసింది. పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. ప్రతిపక్షాలు సైతం ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎన్నికలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఫిబ్రవరి చివరి వారంలో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాదు.. తాజాగా మంత్రి పొంగులేటి సైతం ఈనెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందంటూ లీక్ చేసిన విషయం తెలిసిందే. దీంతో గ్రామాల్లో ఆశావహుల హడావుడి మొదలైంది. అయితే రిజర్వేషన్లపై అయోమయం నెలకొంది. గతంలో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయా..? లేదా మారుతాయా అనే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే ఎన్నికల సంఘం జీపీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ముమ్మరం చేసింది. బుధవారం నుంచి మాస్టర్ ట్రైనర్లకు హైదరాబాద్‌లో శిక్షణ సైతం షురూ చేశారు. వేగంగా జరుగుతున్న సమీకరణాలతో త్వరలోనే పంచాయతీ పోరు మొదలుకానుందనేది తేటతెల్లం అవుతోంది.

## అన్నదాతకు రైతుభరోసా

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రూ.80 కోట్ల సాయం
- నాలుగు జిల్లాల్లో భారీగా రైతులకు భరోసా నిధులు..
- రెండో విడత కింద నాలుగు జిల్లాలకు నిధులు విడుదల
- నిధుల విడుదలతో ఖుషీ ఖుషీగా అన్నదాత



ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా రైతు భరోసా నెరవేర్చే దిశగా అన్నదాతకు నిధులు విడుదల చేసింది. రైతు భరోసా సాయం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సుమారు 80 కోట్ల రూపాయల చేయూత లభించింది. రెండో విడత కింద నాలుగు జిల్లాలకు సంబంధించి నిధులు విడుదల చేయడంతో రైతుల్లో సంబరం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి సుమారు 80 కోట్ల వరకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

6లో

## జన్నారంలో బంద్ సంపూర్ణం



## సుదీర్ఘ పోరాటానికి ఫలితం

అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశ్యం



వివరాలు 8లో

## నులిపురుగుల నివారణకు కదలండి

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు.





3లో

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

- రామగుండం సీపీ శ్రీనివాస్ ■ లొంగిపోతే ఇంటికి భద్రంగా పంపిస్తాం
- ఎంతో కాలం బతకను.. బిడ్డలారా ఇంటికి రండి చూడాలని ఉంది
- మావోయిస్టు అగ్ర నేతలు పుష్ప, వెంకటిలకు తల్లి పిలుపు


బిడ్డలారా.. పుష్ప, వెంకటిలు ఎక్కడున్నా ఇంటికి రావాలని వారి తల్లి పిలుస్తోంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి పుష్ప, జాడి వెంకటి దంపతులు 25 సంవత్సరాల క్రితం మావోయిస్టుల బాటపట్టారు. బుధవారం రామగుండం సీపీ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్, ఏసీపీ రవికుమార్‌తో కలిసి పుష్ప, వెంకటి మావోయిస్టు దంపతుల కుటుంబాన్ని పరామర్శించారు.

# పాలనా సౌలభ్యం కోసమే ప్రత్యేక మండలాలు

- నూతన మండలాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- బోరజ్, సాత్నాల మండలాల్లోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను ప్రారంభించిన కలెక్టర్
- బాధ్యతలు స్వీకరించిన అధికారులు..







**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు దూరాభారాలను తగ్గించడంతోపాటు పాలనా సౌలభ్యం కోసం కొత్త మండలాలను ఏర్పాటు చేసినట్టు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వంలో కొత్త మండలాలు ఏర్పాటు పరిగణలోకి రాగా వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఆ మండలాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జైనథ్ మండలంలోని బోరజ్ గ్రామాన్ని పలు గ్రామాలను కలుపుకొని కొత్త మండలంగా ఏర్పాటు చేశారు. అదే విధంగా ఇదే మండలంలోని ఆదివాసీ గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా సాత్నాల గ్రామాన్ని మరో కొత్త మండలంగా ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఈ రెండు కొత్త మండలాల్లో సంబంధిత తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాజార్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలోవత్, ఆర్డీఓ వినోద్ కుమార్, జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు. ఈ మేరకు కొత్తగా ఏర్పడిన బోరజ్ కార్యాలయంలో తహసీల్దారుగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజేశ్వరి బాధ్యతలు స్వీకరించి పాలనను ప్రారంభించారు. అటు సాత్నాల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేసి పాలనను ప్రారంభించి, ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సేవలను అందించాలని అధికారులకు సూచించారు. అమాయక ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో అధికారులు వెనుకడుగు వేయవద్దని, వారి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలను అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో అవసరమైన కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ఎంపీడీఓలు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ గ్రామీణ కేజీబీవిలో విద్యార్థినులకు అవగాహన

**నిర్మల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల శక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ నిర్మల్ గ్రామీణ కేజీబీవి పాఠశాలో గురువారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగిఉండాలని అధికారులు తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు వివరించారు. విద్యా ర్థులచే భేటీ బచావో భేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారిశ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూంలు కేటాయించాలి

**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా భైంసాలో నిర్మించిన 440 డబుల్ బెడ్ రూంలు లక్కీ డ్రా ద్వారా ఎన్నికైన తమకు వెంటనే ఇవ్వాలని లబ్దిదారులు బుధవారం విశ్రాంతి భవనం ముందు రాస్తారోకో చేపట్టారు. గత ప్రభుత్వంలో మంజూరై డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసిన అధికారులు అక్కడి ప్రాంతంలో శానిటేషన్ పని పూర్తి చేసి తొందరగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాస్తా రోకోతో కొద్ది మేర ఇబ్బంది ఏర్పడింది. డబుల్ బెడ్ రూమ్‌ల కోసం ఎమ్మెల్యేల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని నిరసనదారులు వాపోయారు. చర్చల అనంతరం ఆర్డీఓ తొందర్లోనే శానిటేషన్ వర్క్ అవుతుందని, ఆ తరువాత ఇళ్లు అందిస్తామని నచ్చజెప్పడంతో ఆందోళనకారులు రాస్తారోకో విరమించారు.

## ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట కార్మిక, రైతు సంఘాల నిరసన

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల నిర్వీర్యం, వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, ఆదిలాబాద్ జిల్లాకు జరిగిన అన్యాయంపై బుధవారం కలెక్టరేట్ ఎదుట కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తుందన్నారు. కార్మికుల 44 చట్టాలను నాలుగు కోడ్లుగా రైతులకు అన్యాయం చేసేల మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందన్నారు. అదే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల కేంద్ర బడ్జెట్ జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేశారన్నారు. జిల్లాలో టెక్స్టైల్ పార్కు, రైల్వేలైన్ విమానాయశ్రయం. సీసీఐ పునరుద్దరణ, పారిశ్రామిక కారిడార్ వంటి ప్రాజెక్టుల్లో ఏ ఒక్కదానికి కూడా కేంద్రం నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. ఆదిలాబాద్ ఎంపీ వీటి సాధనకు కృషి చేయాలని, అప్పటి వరకు కార్మిక, రైతు సంఘాలతో ధర్నాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో నాయకులు లంక రాఘవులు, బండి దత్తత్రి, ఆశన్న, స్వామి, లోకారి పోశెట్టి, జగన్ సింగ్, చిలక దేవిదాస్, అశోక్, వెంకట నారాయణ, లింగాల చిన్నన్న, సురేందర్, గణేష్, కార్మిక, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా

- తప్పుడు ప్రచారం తగదు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం సందర్భంగా తాను ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ పరిధిలోని గుడిహత్నూర్, మార్కాపూర్, లింగాపూర్‌తో పాటు ఇచ్చోడ మండలంలోని జున్ని గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తీసుకువచ్చానని శాసనసభ్యులు జాదవ్ అనిల్ పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో జున్ని, మార్కాపూర్, లింగాపూర్ గ్రామాల ప్రజలకు హామీ ఇవ్వడంతో పాటు దత్తత తీసుకొని రోడ్డు నిర్మాణం చేపడతామని మాట ఇచ్చామన్నారు. అయితే మాట ప్రకారం మండలంలోని మార్కాపూర్ రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల యాబై ఐదు లక్షల రూపాయలు, ఇచ్చోడ మండలంలోని బీటి రోడ్డు నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేయించామన్నారు. అంతే గాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద గతంలో తాను ప్రతిపాదించిన పనులకు ప్రభుత్వం మంజూరు ఇచ్చిందన్నారు. తన స్వగ్రామమైన నేరడిగొండ మండలంలోని రాజూరకు సైతం బీటీ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. అయితే నిధుల మంజూరు విషయంలో తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఇంద్రవెల్లి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కోనుగులు కేంద్రాల్లో అమ్మకాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కందులను క్వింటాల్ కు రూపాయి 7550 లకు కొనుగోలు చేస్తుందన్నారు. అమ్మకాలు చేపట్టే రైతులు తమ



వెంట పట్టాపాస్ బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ లు తీసుకోని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్, ఆర్ఐ లక్ష్మణ్, మార్కెట్ యార్డు కార్యదర్శి దేవన్న, పిఎసిఎస్ సిఈఓలు సునీల్, ధరమ్ సింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళకు విశేష స్పందన



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
ప్రయివేట్ రంగంలో వచ్చే ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం సూచించారు. బుధవారం కళాశాలలో అప్ గ్రేడ్, టీ ఎస్.కేసి ఆధ్వర్యంలో హెచ్.డీ.ఎఫ్.సి, యాక్సిస్, ముత్తూట్ ఫిన్ కార్ప్ ఉద్యోగాల కోసం నిర్వహించిన జాబ్ మేళకు విశేష స్పందన లభించింది. జిల్లాలోని నలు ప్రాంతాల నుండి నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయా హెచ్ఆర్ లు సీనియర్ మేనేజర్ వినయ్ వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి విధులు, వేతనం, శిక్షణ తదిరత వాటి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అతిక్ బేగం మాట్లాడుతూ డిగ్రీ పాసైన నిరుద్యోగులు ప్రయివేట్ రంగాల్లో వచ్చే అవకాశాలను వినియోగించుకుంటు స్థిరపడాలన్నారు. ప్రయివేట్ సెక్టార్ లోకూడా మంచి వేతనంతో కూడా ఉద్యోగాలున్నాయన్నారు. వాటి గురించి తెలుసుకుంటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 150మంది నిరుద్యోగులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఇందులో 45 మంది ఇక్కడ ఎంపిక అయ్యారని తెలిపారు. తదుపరి ఇంటర్వ్యూ హెడ్ ఆఫీస్ లో ఉంటుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఘు గణపతి టీఎస్.కేసీ కోఆర్డినేటర్ కోటయ్య, మెంటర్ చైతన్య కృష్ణ అధ్యాపకులు నరేష్, కృనల్, గోపాల్, పృథ్వీరాజ్, సిబ్బంది ఉన్నారు.



## మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

■ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్
■ నేను ఎంతో కాలం బతకను.. బిడ్డలారా ఇంటికి రండి
■ మావోయిస్టు నేతలు పుష్ప, వెంకటిలకు తల్లి పిలుపు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
బిడ్డలారా.. పుష్ప, వెంకటిలు ఎక్కడున్నా ఇంటికి రావాలని వారితల్లి పిలుస్తోంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన జాడి పుష్ప, జాడి వెంకటి దంపతులు 25 సంవత్సరాల క్రితం మావోయిస్టుల బాట పట్టారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్‌తో కలిసి పుష్ప, వెంకటి మావోయిస్టు దంపతుల కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ పుష్పతల్లి మల్లక్క, సోదరుడు పోషంను కలిసి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మావోయిస్టు నేత తల్లి ఆవుల మల్లమ్మ మీడియాతో మాట్లాడారు. బతుకుతా అడవుల్లో ఎంత కాలం తిరుగుతారు, తాను ఇంకా ఎంతో కాలం బతకనని, కడసారి చూపు కైనా ఇంటికి రాండని వేడుకుంది.

**లొంగిపోతే ఇంటికి భద్రంగా పంపిస్తాం : సీపీ శ్రీనివాస్**
రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి మంచిర్యాల జోన్లలో 17 మంది అగ్రనేతలు మావోయిస్టు పార్టీలో ఉన్నారని కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో మావోయిస్టు దంపతులు జాడి పుష్ప, వెంకటేష్ కుటుంబాన్ని ఆయన కలిశారు. నిత్యావసర సరుకులు అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం జాడి పుష్ప జాడి వెంకటి దంపతులు ఉద్యమంలోకి వెళ్లారని తెలిపారు. వారితోపాటు 17 మంది అగ్రనేతలు పోలీసులకు లొంగిపోతే భద్రంగా వారిని ఇంటికి అప్పగిస్తామని పేర్కొన్నారు. మీడియా కానీ ఎవరితోనైనా సరెండర్ కు ముందుకు వస్తే వారి ప్రాణాలకు ఎలాంటి హాని లేకుండా అక్కున చేర్చుకుంటామన్నారు. పుష్ప, వెంకటి జనజీవ సవంతిలోకి వచ్చి వారి కుటుంబంతో జీవించడానికి తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆర్థికంగా చేయూతనిస్తామన్నారు. వారిపై ఉన్న రివార్డుతోపాటు ప్రభుత్వ పరంగా అనేక ఫలాలను అందిస్తామన్నారు. కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలోని మావోయిస్టు అగ్ర నాయకులంతా ఇక్కడి వారే అన్నారు. సలాకుల సరోజ, ఆరేపల్లి కృష్ణ, బండి ప్రకాష్, బబ్బెర రవి, మల్లోజుల వేణుగోపాల్, మల్ల రాజిరెడ్డి, జాడి పుష్ప, వెంకటి జనజీవ స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. 1999లో జాడి పుష్ప, వెంకటి దంపతులు అజ్ఞాతంలోకి వెళ్లారని తెలిపారు. ఎవరితోనైనా తమను సంప్రదించి లొంగిపోవాలని కోరారు. మీడియా సమావేశంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## పంటదిగుబడి రాక ఆత్మహత్య

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
పంట దిగుబడి రాక ఆసిఫాబాద్ మండలంలోని బొందగూడ గ్రామానికి చెందిన కొత్రం పోషయ్య (55) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసిఫాబాద్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం పోషయ్య తనకున్న పదెకరాల్లో పత్తి సాగు చేయగా పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టం వాటిల్లింది. గత కొన్ని రోజులుగా ఇదే విషయమై బాధపడుతూ ఉండేవాడు. ఇదే క్రమంలో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా రైతు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ రవీందర్ పేర్కొన్నారు.

# 15 తర్వాత.. నోటిఫికేషన్

■ సర్కార్ లీకులతో పల్లెల్లో సందడి ■ ప్రచారంలో మునిగిన ఆశావహులు
■ రిజర్వేషన్లపై వీడని సందిగ్ధం ■ ఎన్నికల సిబ్బందికి మొదలైన శిక్షణ
■ పంచాయతీ ఎన్నికల పనుల్లో అధికారులు బిజీ

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై రేవంత్ సర్కార్ కసరత్తు మొదలుపెట్టింది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్లకు నేటి నుంచి హైదరాబాద్‌లో శిక్షణ మొదలు పెట్టనుంది. వీరి శిక్షణ పూర్తి అయ్యాక టీచర్లకు ట్రెనింగ్ ఇవ్వనున్నారు. కాగా, ఈ నెల 15లోగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నెల చివరి వారం లేదా మార్చి మొదటివారంలో ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజా ఘటనలతో గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. బీసీ గణన, జనాభా ఆధారంగా వారికి రిజర్వేషన్లు కల్పించే అంశంపై ప్రభుత్వం ఒక స్పష్టతకు వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఎంతో సమయం పట్టదని రాజకీయవర్గాల సమాచారం. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పదవుల కాలం ముగిసి ఏడాది పూర్తయిన నేపథ్యంలో వేగంగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. ఇందుకు అనుగుణంగానే సర్కార్ అడుగులు వేస్తోంది.

**అసెంబ్లీలో బీసీ బిల్లు..**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు అంశంపై ప్రసంగించారు. రాష్ట్రం చేస్తున్న ప్రతిపాదనపై కేంద్రం స్పందించకపోయినా తమ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అవసరమైతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. ఈ నేపథ్యంలో పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు చేపట్టడం ఖాయమని గ్రామీణ ప్రాంతాల్లోని ఆశావహులు అభిప్రాయపడుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ...**
రిజర్వేషన్లపై పూర్తిస్థాయి స్పష్టత రాకపోవడంతో రాజకీయ నేతలతో పాటు ఆశావహుల్లో అయోమయం నెలకొంది. కులగణన సర్వే ఆధారంగా రిజర్వేషన్లు ప్రకటిస్తారా..? లేదా గతంలో ఉన్న రిజర్వేషన్లు కొనసాగిస్తారా అనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది. ఇక ఎన్నికల బరిలో నిలిచేందుకు రెడీ అయిన అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. అధికార పార్టీ మద్దతు ఆశించే వారు.. గ్రామాల్లో పనులు చేస్తూ అభిమానం చూరగొట్టుండగా.. ప్రతిపక్ష పార్టీల నుంచి బరిలో నిలిచే వారు.. గతంలో చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలు చెబుతూ.. ప్రజల ఓట్లకు గాలం వేస్తున్నారు.

**ఎన్నికల సంఘం సిద్ధం..**
రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు క్షేత్రస్థాయిలో ఎస్ఈసీ తగిన ఏర్పాట్లు చేసుకుంది. పంచాయతీరాజ్ సాధారణ ఎన్నికల నిర్వ హణలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది. ఈ సిబ్బందికి ట్రైనర్లు శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనర్లకు బుధవారం హైదరాబాద్‌లో శిక్షణ మొదలైంది.

## గంజాయి మొక్కలు పెంచిన వ్యక్తిపై కేసు

బజార్‌హత్నూర్; ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
బజార్‌హత్నూర్ మండలంలోని ఏసాపూర్ గ్రామానికి చెందిన మాది శ్రీరామ్ అనే వ్యక్తి హనుమాన్ మందిర్ దేవాలయం ఆవరణలో మహారాష్ట్రలోని గుర్తుతెలి యని వ్యక్తి నుంచి గంజాయి విత్తనాలు తీసుకువచ్చి ఆలయ ఆవరణలో మొక్కలను పెంచినందుకు ఆయనను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటే శ్వరరావు తెలిపారు. జనవరి 24న గంజాయి మొక్కలను గుర్తించి సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. దీంతో బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. గంజాయి సాగు చేయడం, సరఫరా చేయడం, అమ్మడం,సేవించడం నేరం ఎవరైనా ఇట్టి నేరాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామన్నారు.

## సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పోస్టు కార్డు

### ఆదిలాబాద్‌లో ఆదివాసీల నిరసన

ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
అడవి బిడ్డల ఆవాసాలకు కరెంటు, నీళ్లు, విద్య, వైద్యం రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆదివాసులు బుధవారం ప్రభుత్వానికి పోస్ట్ కార్డుల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమురం భీం కాలనీలో నివసిస్తున్న ఆదివా సులు పెద్ద ఎత్తున ప్రధాన తపాల కార్యాలయం వరకు పోస్టు కార్డులను ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. పాదయాత్రగా వచ్చిన ఆదివాసులు పోస్ట్ బాక్స్‌లో పోస్టల్ కార్డు వేసి మా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోడం గణేష్ మాట్లాడుతూ అడవి బిడ్డల సమస్యలను మానవత దృ క్పథంతో స్పందించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదిజ నేషనల్ కమిషన్ షెడ్యూల్ ట్రైబ్స్ చైర్ పర్సన్ అంతర్ సింగ్ అర్య తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి అలోక్ అరాదే, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి ల పేర్ల మీద పోస్టు కార్డు వేశారు. నాయ కులు జిల్లా అధ్యక్షుడు పెందుర్ దదిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్య క్షురాలు రేణుక, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు ఇందిరా పాల్గొన్నారు.

## దేశీదారు స్వాధీనం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
మద్యం అక్రమ విక్రయాలు జరిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి అన్నారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో అక్రమంగా మద్యం తరలిస్తూ, విక్రయిస్తున్న పలువురుపై కేసులు నమోదు చేశారు. మహారాష్ట్ర నుంచి దేశీద్దార బాటిల్లు (200)ను తీసుకువచ్చి విక్రయిస్తున్న రాజుతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు రత్నం శ్రీకాంత్, ఒగ్గు దివాకర్ అనే వ్యక్తులు అక్రమంగా పట్టణంలోని జై భీమ్ కాలనీలో ఆఫీసర్ ఛాయిస్ (45) బాటిల్లు, రాయల్ స్టాగ్ విస్కీ (31) బాటిల్లు, మరో 76 డీకే విస్కీ బాటిల్ల మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు పి. లోబానంద్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రమైన ముధోల్‌లోని మహాలక్ష్మి గల్లికి చెందిన ముడుగుల నరేందర్ యాదవ్ సతీమణి గంగామణి ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతి చెందింది. దీంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ బాధి త కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే కోట గ్రామంలో బాలాజీ పటేల్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బి నారాయణరావు పటేల్ పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని విధాల సహకరిస్తానని ధైర్యాన్ని పెంపొందించారు. కష్ట కాలంలోనే ధైర్యంగా ఉండాలన్నారు. ఈయన వెంట సీనియర్ నాయకులు కిషన్ పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, నాయ కులు శంకర్ చంద్రే, పతంగి కిషన్, ప్రే మ్ నాథ్ రెడ్డి, రాందాస్, భోజారాం పటేల్ ,జంగం రమేష్, దిగంబర్,పల్లె నాగేష్, అజీజ్, జమీల్, వాహజ్, సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్ హైమద్ పాటు తదితరులున్నారు.

## విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
ఎలాంటి ఒత్తిడి లేకుండా పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో రైతు వేదికలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు వచ్చే వార్షిక పరీ క్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించి రాష్ట్రంలో జిల్లాను ముందంజలో నిలపాలని సూచించారు. ఇందులో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టు లపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అదనపు తరగతులు నిర్వహించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయ సిబ్బంది కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.

## శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

### ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

ఉట్నూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
బిజినెస్ చేసేందుకు వ్యాపార నైపుణ్య శిక్షణ ఎంతో దోహద పడుతుందని, ఇందులో భాగంగానే ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సూచించారు. బుధవారం ఉట్నూర్ మండలంలో కొలంగూడ గ్రామంలో దాల్‌మిల్ మేనేజ్మెంట్, ప్రాసెసింగ్‌పై 5 రోజుల పాటు ట్రెనింగ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా పాల్గొని ప్రసంగించారు. ట్రెనింగ్‌లో అవసరమైయ్యే వ్యాపార నైపుణ్య శిక్షణ ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వైటీసీ జెడిఎం నాగభూషణం, ఎన్ఏబీఈఎస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురేందర్ పాల్గొన్నారు.

## సీఎంను విమర్శిస్తే సహించేదిలేదు

ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)
సీఎంరేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదని బాసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేశ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టి మంగళవారం క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ అమలు చేస్తాం దమ్ముంటే మీరు కూడా అమలు చేయండని బీజేపీ, బీఆర్ఎస్‌కు సవాలు విసిరారు.

# నులిపురుగుల నివారణకు కదలండి





**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

- పిల్లలందరికీ నులి పురుగుల మాత్రలు వేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఈ నెల 10వ తేదిన నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు. ఈ నెల 10 న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1 నుండి 19 సంవత్సరాలు కలిగిన పిల్లలు, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ నెల 17 న మోప్ అప్ డే నిర్వహించి తప్పిపోయిన పిల్లలకు తిరిగి ఆల్బెండ జోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. అర్హులైన 1 నుండి 2 సంవత్సరాల వయసు గల పిల్లలకు ½ మాత్ర చూర్ణం చేసి చెంచాతో త్రాగించలని, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర అందించడం జరుగుతుందన్నారు. కావున 1-19 వయసు గలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమం పుర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు మండల, గ్రామ, వార్డు స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని అర్హులైన పిల్లలకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నిక్షయ్ శిభీవ్ పై సమీక్షిస్తూ, జిల్లాలో వందరోజుల టీబి క్యాంపెనింగ్ లో వల్నరబుల్ పాపులేషన్స్ కి వాహనాల ద్వారా ఎక్స్ రే కు పంపాలని అన్నారు. ఎపిడెమిక్ సెల్, వాహనాలను 100 రోజుల శిబిరానికి వినియోగించుకోవాలని ఆదేశించారు. అర్బన్ స్లమ్స్, 50 రోజులలో శిబిరాలు జరగని గ్రామాల్లో శిబిరాన్ని నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. టీబి లక్షణాలు అంటే దగ్గు, జ్వరము, ఆయాసం, నీరసం, దగ్గులో రక్తం పడటం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మెడ పైన గడ్డలు రావడం వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించాలని, వెంటనే వారి తెమడ సేకరించి టీబీ టెస్ట్ కి పంపాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మల్వియా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి సుమలత, మెడికల్ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ఉచిత వైద్య శిబిరాలను


## సద్వినియోగం చేసుకోవాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్**

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. బుధవారం ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో పూజిత, సిఎచ్ఓ సందీప్, హెల్త్ సూపర్వైజర్ సురేష్, వెంకటేష్, మణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీలో పలువురి చేరిక



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు నివాసంలో హత్తిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం బీజేపీ నాయకుడు శేగం రాకేష్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షుడు ధోనీ శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరిగెల రవి, నెరిపెల్లి వినోద్ కుమార్, పెద్దల సుదర్శన్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అవగాహన



**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాపై ఎంపీడీఓ శివకుమార్ బుధవారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు, అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగారెడ్డి, ముథోల్ మండల సోషల్ మీడియా కోఆర్డి నేటర్ నజీమ్ హమ్మద్, సీనియర్ అసిస్టెంట్ ఖాజా నజిమోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా యువకుడి మృతి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల రైల్వే గేట్ వద్ద ఓ యువకుడు అనుమానస్పదంగా మృతి చెందాడు. బెల్లంపల్లి రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చంద్రవెల్లి గ్రామానికి చెందిన నంది సురేష్ (24) కన్నాల రైల్వే పట్టాలపై మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని పోలీ సులు పరిశీలించగా శరీరంపై గాయాలు ఉన్నాయి. దీంతో సురేష్‌ది అనుమానస్పదమైన మృతిగా పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత





**డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

**సిర్పూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని లోన్‌వెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువును దేవుడితో సమానంగా చూస్తూ గురువులను గౌరవించడం మన భారతీయ సంప్రదాయంఅని జీవితంలోని అత్యంత క్లిష్టమైన అంశంలో విద్యార్థి జీవితం క్రమశిక్ష అనేది ముఖ్యపాత్ర పోస్తుంది. విద్యలో నియమాలకు కట్టుబడి క్రమశిక్షణ ముఖ్యం పాఠశాల విద్యతో పాటు విద్యార్థులను తరగతిగదిలో క్రమశిక్షణను అభ్యసించాలన్నారు. క్రమశిక్షణ అనేది నిర్ణీత సమయంలో ఏదైనా చేయగల తేడా ఒక పనిని పూర్తి చేయగలం అనే ధైర్యాన్ని ఇస్తుంది తమ జీవన శైలిలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అవధూత చంద్రశేఖర్, రేవూరి నర్సింహా రెడ్డి హేమాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్గీకరణపై మాలల కన్నెర్ర



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

రాజ్యాంగంలోని 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేయాలని తాము చెప్పిన వినకుండా ఏకపక్షంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఓ వర్గానికి వత్తసు పలికేల బిల్లును అమోదించడం సరైంది కాదని మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోప్పుల రమేష్ అన్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సీఎం తీరును నిరసిస్తూ కలెక్టర్ చౌక్‌లో నిరసన తెలిపారు. అనంతరం సీఎం ఫ్లెక్సీని దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు వాటిని లాక్కున్నారు. దీంతో వారి మధ్య తోపులాట జరగడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. అనంతరం రోడ్డుపై బైటాయించి సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఎస్సీలోని మాల, మాదిగలను విడగొట్టేల సీఎం రేవంత్ మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించారన్నారు. 16 ఉప కులాలున్న మాదిగలకు 9 శాతం, 26 ఉప కులాలున్న మాలలకు కేవలం 5 శాతం కేటాయించారన్నారు. తాము వర్గీకరణకు వ్యతిరేకం కాదని కానీ రాజ్యాంగ బద్దంగా 341 ఆర్టికల్ ప్రకారం కాకుండా ఏకపక్షంగా 1,2,3 కేటాగిరిలను ఏర్పాటు చేశారన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో మాలలు అని సూచించే విధంగా ఎక్కడ పొందుపర్చాలేదన్నారు. మాలలు రాష్ట్రంలో లేరని చెప్పడంతో శక్తిని ప్రదర్శించేలా గత డిసెంబర్ లో హైదరాబాద్లో సింహాగర్జన నిర్వహించామన్నారు. దానిపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేసిందనారు. వచ్చే ఎన్నికల్లో మాలల శక్తిని కాంగ్రెస్ కు చూపిస్తు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుధాకర్, మల్లన్న, అశోక్, రాజేశ్వర్, ప్రహ్లాద్, జగదీష్, రమేష్, ప్రదీప్, భూమన్న, ఉశన్న, లింగన్న పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమనంగా దేశ అభివృద్ధికి శాపంగా ఉండనున్నదని కార్మికుల సంఘం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ వెలిశాల క్రిష్ణమాచారి ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ.. బడాబాబుల బొజ్జలను మరింతగా నింపేలా మధ్యతరగతి ఉద్యోగులను మభ్యపెట్టేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేసేందుకు ఊతమిచ్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయమన్నారు. విభజన హామీ చట్టంలోని అంశాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేండ్ల తర్వాత కూడా పరిష్కరించే చర్యలు తీసుకోకపోవడం మోసం కాక మరేమిటని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసగించిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బాలకిషన్, నంది పద్మ, మాట్ల రాజు, తిరుపతి నవీన్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నెల చివరిలోగా సివిల్ పనులు పూర్తి చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన అన్ని సివిల్ వర్క్స్ ఈ నెలలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులు, మరుగుదొడ్లు, తాగునీరు, పూర్తయిన ఇందిరమ్మ మోడల్ గృహాల గ్రౌండింగ్ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో 200 మరుగుదొడ్లు నిర్మించడానికి ప్రభుత్వం నుండి అనుమతులు లభించగా అందులో ఇప్పటివరకు 80 పూర్తయ్యాయని తెలిపారు. 44 తాగునీటి పనులలో ఇప్పటి వరకు 24 పనులు పూర్తి చేసి నీరు అందించడం జరుగుతుందని అన్నారు. పూర్తయిన పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించడం జరిగిందని, మిగిలిన నిర్మాణ పనులను ఈ మాసాంతం పూర్తి చేయాలని సూచించారు. 17 గ్రామాలలో నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఉచితంగా ఇసుక సరఫరా చేయడానికి సంబంధిత తహాసీల్దార్లు 24 గంటల్లో అనుమతులు ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించే మోడల్ ఇందిరమ్మ ఇళ్లను ఈ నెల చివరి వరకు పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డీఎం డబ్ల్యూ ఓ సబిత, అదనపు సీడీపీఓ మిల్కా, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, పీడీ హౌసింగ్, ఏడి మైన్స్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధ విహార్ నిర్మాణానికి భూమి పూజ



**సారంగాపూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండల కేంద్రంలో బుద్ధ విహార్ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువు ఆశ్వంత్ జిత్ ప్రత్యేక పూజలు నిర్వహించి విహార్ నిర్మాణ పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో నక్క రాజన్న, ప్రదీప్, ప్రవీణ్, అరుణ, బౌద్ధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఈఓకు సన్మానం



**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
మేజర్ గ్రామపంచాయతీ ముధోల్‌లో నూతన ఈవోగా అన్వర్ అలీ బాధ్యతలను చేపట్టారు. దీంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, అజీజ్, జమీల్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఈవో మాట్లాడుతూ గ్రామ పరిసరాల పరిశుభ్రతకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. అందరి సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కొత్తపల్లి వెంకటలక్ష్మి- చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతి మంగవారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల్లో ఎంపికైన క్యటరక్ట్ పేషంట్లను సొసైటీ ఖర్చులతో రవాణా మరియు భోజనం సదుపాయం కల్పించి బుధవారం 11 మందికి ఆపరేషన్ కోసం నేడు బెల్లంపల్లి లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించిన డా.కొత్తపల్లి శ్రీనివాస్, డా.కొత్తపల్లి అనిత అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో వేల మందికి ఆపరేషన్ చేయించామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ చేయించికొని లబ్ధి పొందిన వారు మరి కొంతమందినీ ప్రోత్సహించాలన్నారు.

# వ్యక్తి మృతికి కారకుడి అరెస్టు

**బోథ్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ శనగ పంట చుట్టూ విద్యుత్ కంచె ఏర్పాటు చేయడంతో విద్యుత్ షాక్‌తో మేస్త్రం కృష్ణ ఈనెల రెండున మృతి చెందాడు. దీంతో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేయడం జరిగింది అయితే విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతికి కారణమైన చంద్రశేఖర్ ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది అని సీఐ వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.

# సైన్స్ కళాశాలలో జాబ్ మేళాకు స్పందన




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బుధవారం టీఎస్ కేసి (తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్) ఆధ్వర్యంలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) వారి సౌజన్యంతో నిర్వహించిన జాబ్ మేళాను స్పందన లభించింది. జాబ్ మేళాలో హెచ్‌ఈటీఈఆర్ఓ లాబొరేట రీస్‌లో ఫార్మాస్యూటికల్ ప్రొడక్షన్ లో పోస్టులకు 35 మంది అభ్యర్థులు హాజరవ్వగా, 6 గురు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో నైపుణ్యాలను మెరుగుపరు చుకుంటూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో టీఎస్ కేసి కోఆర్డినేటర్ శ్రావణి, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి విజయ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అంతర్వేది, టీఎస్ కే.సి మెంటార్ ఇమ్రాన్ అలీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
కాగాజ్‌నగర్‌లోని నవోదయ పాఠశాలలో బుధవారం షీ టీం, ఆసిఫాబాద్ జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాగాజ్‌నగర్ టౌన్ ఎస్.ఐ రాజయ్య మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావ్ ఆదేశానుసారం, ఆడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు పర్యవేక్షణలో బుధ వారం కార్యక్రమం నిర్వహించారు. పోలీసు శాఖ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందో, జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారనే తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్‌ను బ్లాక్ చేయాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, పేర్కొన్నారు. షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్ఐ రాజయ్య, స్కూల్ ప్రిన్సిపల్ పార్వతి మరియు ఉపాధ్యాయులు, షిటీం, కళ బృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రమాదేవి, సునీత, రజిత పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి సభ్యులకు సన్మానం



**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముధోల్ వెనుకబడిన తరగతుల సంఘం వీడిసి నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. బుధవారం ముధోల్ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పశుపతినాథ్ ఆలయ ఆవరణలో నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను స న్మానించారు. నూతన అధ్యక్షులుగా వరగంటి విట్టల్, ఉపా ధ్యక్షులుగా పల్లె నాగేష్, కోశాధికారిగా జిందంవార్ వెంకటేష్, కార్యదర్శిగా భూమన్న, సహ కార్యదర్శిగా దశరథ్‌లను ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం నిర్వహించే హిందూ ఉత్సవాల కు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా మాజీ అధ్యక్షులు నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అ ధ్యక్షులు రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు తాటివార్ రమేష్, రుమోల్ల జీవన్, దేవోజీ భూమేష్, జంబుల సాయిప్రసాద్, భాస్కరోల్ల లవన్, జీవన్, బీడిసి కార్యవర్గ సభ్యులు కపాటిపోతన్న, గంగాధర్, పోశెట్టి, గంగాధర్, శైలేష్, బొగ్గుల భూమన్న, లింగన్న, పద్మారావు, సాయినాథ్ ఎనుపోతుల నాగేష్ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో గేదె మృతి

**సారంగాపూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**
సారంగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగి పశువుల కొట్టం దాహనమై ఒక ఎద్దు మృతి చెందగా మరొక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఎద్దులతో పాటు పశు గ్రాసం(గడ్డి), వ్యవసాయ పనిముట్లు దగ్ధం అయినట్లు బాధితుడు తోడశం పూలరి తెలిపాడు. ఈ ప్రమాదంలో రూ. 2.లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వాపోయాడు. బాధిత రైతుకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



## మాదక ద్రవ్యాల ప్రభావం
# యువత భవిష్యత్తుకు అవరోధం

**మంచిర్యాల,ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్.ఐ. మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్.ఐ. సుగుణాకర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ అధికారి మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి యాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్జానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త సౌజన్య, జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్కుమార్, సురేష్, సఖి కేంద్రం, పారామెడికల్ రమ, కళాశాల యంత్రాంగం, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు



**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేయించిన శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ కు బాసర మాజీ జడ్పీటీసీ సాంళీ రమేష్, కుంటాల మాజీ ఎంపీపీ నవీన్ బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే దశలవారీగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ నాసా
## ప్రాజెక్టులో భైంసా విద్యార్థి సత్తా

**ముథోల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన నాసా ఆన్‌లైన్ ప్రాజెక్టు పోటీలలో భైంసా పట్టణంలోని నారాయణ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న సాక్రే సోహమ్ లివింగ్ ఇన్ హార్ట్ స్పేస్ కేటగిరిలో న్యూట్రో ప్రాజెక్టు సమర్పించి ద్వితీయ స్థాయి బహుమతికి ఎంపిక కాగా విద్యార్థిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. నాసా ఆన్లైన్ ప్రాజెక్టులో దాదాపు 11 పైన దేశాలు పాల్గొనగా పదివేలకు పైగా ప్రాజెక్టులు వచ్చాయి. దీంట్లో నారాయణ పాఠశాల విద్యార్థి ద్వితీయ స్థానంలో అర్హత సాధించగా యాజమాన్యం జి.యం. గోపాల్ రెడ్డి, రమ ణా రెడ్డి, ఎ.డి.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు కోఆర్డినేటర్ నరేష్, గంగాధర్,ఏ.ఓ గజ్జారం, నాసా ఇంచార్జ్ గౌస్ అభినందించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల యొక్క ప్రతిష్ఠ, సృజనాత్మకత వెలికి తీయడానికి దోహదపడతాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## హ్యూమన్ రైట్స్
## సేవలు అభినందనీయం

**నిర్మల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్వహించే కార్యక్రమాలకు పోలీసు సిబ్బంది ద్వారా సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. ఇందులో నేషనల్ జనరల్ సెక్రటరీ మనోహర్, హనుమాగౌడ్, పండరి, అనుష, లక్షణరావ్, పెంటాజి, మండలాల ప్రతినిధులున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గుడిహత్నూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** మండలంలోని సీతాగొంది జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అదిలాబాద్ పట్టణంలోని భక్తాపూర్‌కు చెందిన భోరే గంగాధర్ (67) సీతా గోంది లో తనకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయ పనులు ముగించుకొని స్కూటీపై ఇంటికి వెళ్తుండగా హైమద్ ధాబా నుంచి యూటర్న్ తీసుకుంటుడంగా వెనుక నుండి ఓ కారు ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై. మహేందర్ తెలిపారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రూ.80 కోట్ల సాయం

- నాలుగు జిల్లాల్లో భారీగా రైతులకు భరోసా
- నిధుల విడుదలతో ఖుషీ ఖుషీగా అన్నదాత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా రైతు భరోసా నెరవేర్చే దిశగా అన్నదాతకు నిధులు విడుదల చేసింది. రైతు భరోసా సాయం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సుమారు 80 కోట్ల రూపాయల చేయూత లభించింది. దీంతో రైతాంగం వర్షం వ్యక్తం చేస్తున్నది. తొలి విడత ఎంపిక చేసిన గ్రామాలకు మాత్రమే నిధులు విడుదల చేసిన ప్రభుత్వం రెండో విడత కింద నాలుగు జిల్లాలకు సంబంధించి నిధులు విడుదల చేయడంతో రైతాంగంలో సంబరం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి సుమారు 80 కోట్ల వరకు రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 14, 722 మంది రైతులకు గాను 18 కోట్ల రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 16 వేల 428 మంది రైతులకు సంబంధించి 13.5 కోట్లనిధులు విడుదల చేశారు. మంచిర్యాల జిల్లాలో 41 వేల 400 మంది రైతులకు గాను 20.5 కోట్ల నిధులు విడుదల చేయగా నిర్మల్ జిల్లాలో 40,996 మంది రైతులకు సంబంధించి అత్యధికంగా 22.5 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశారు. దీంతో రైతాంగంలో సంతోషం వ్యక్తమవుతోంది.




# గూడెం గ్రామానికి అనుకూలించని రిజర్వేషన్

**మంచిర్యాల, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)** పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గూడెం గ్రామానికి ఈ సారైనా ఎలక్షన్లు జరుగుతాయా అనే సందేహాలు నెలకొన్నాయి. దశాబ్దాలుగా రిజర్వేషన్ అనుకూలించక సర్పంచ్ పదవికి ఎన్నికలు జరగడం లేదు. కనీసం ఈ సారైనా ఎన్నికలు జరుగుతాయో లేదో తెలియని గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. దండేపల్లి మండలం గూడెం గ్రామ పంచాయతీకి మూడు దశాబ్దాలకు పైగా సర్పంచ్ ఎన్నికలు జరగడం లేదు. గ్రామంలో ఒక్క గిరిజనుడు లేకపోయినా సర్పంచ్ పదవిని షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ) కులస్థులకు రిజర్వ్ చేశారు. దీంతో 35 ఏళ్లుగా సర్పంచ్ పదవికి ఎన్నికలు జరుగకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలనలోనే గ్రామం కొనసాగుతోంది.

### నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించడంతో...


గూడెం గ్రామ పంచాయతీలో 1800పై చిలుకు మంది ఓటర్లు ఉన్నారు. గూడెంలో ఒక్కరు కూడా గిరిజనులు లేకపోయినా 1950లో అప్పటి ప్రభుత్వం గ్రామా న్ని నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించింది. రిజర్వేషన్ ప్రకా రం గిరిజనులు ఎవరూ లేకపోవడంతో పోటీ చేసేవారు లేకపోవడంతో అప్పటి నుంచి ఇన్‌చార్జీల ద్వారా పాలన కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, 1987 నుంచి గ్రామ సర్పంచు స్థానాన్ని ఎస్టీకి రిజర్వు చేశారు. సర్పంచు పదవితోపాటు గ్రామంలోని 10 వార్డు సభ్యుల స్థానాల్లో ఐదింటిని ఎస్టీలకు కేటాయించారు. అప్పటి నుంచి సుమారు 35 ఏళ్లపాటు గూడెం గ్రామ పంచాయతీకి సర్పంచు, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు అర్హులు లభించడం లేదు. దీంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకుండా పోయాయి. అయినప్పటికీ ప్రతిసారీ పంచాయతీ ఎన్నికల సమ యంలో నోటిఫికేషన్ విడుదల చేయడం, నామినేషన్లు దాఖలు కాకపోవడం షరా మామూలైంది.



### ఆందోళనలు చేసినా ఫలితం శూన్యం...

దశాబ్దాలుగా గూడెం పంచాయతీకి ఎన్నికలు జరుగకపోవడంతో గ్రామస్థులు పదవులకూ నోచుకోవ డం లేదు. రాజకీయాలపై మక్కువ ఉన్నవారు, ప్రజల సమస్యలను పరిష్కరించాలని భావించేవారు ఎన్నికల్లో పోటీ చేద్దామన్నా రిజర్వేషన్ అనుకూలించక అనర్హు లుగా మిగిలిపోతున్నారు. గ్రామంలో ఎస్టీ జనాభా లేదని, రిజర్వేషన్ మార్చాలని గ్రామస్థులు పలుమార్లు ఆందోళనలు చేశారు. రిజర్వేషన్లు మార్చాలని సామూహిక నిరహార దీక్షలు, రాస్తారోకో, తదితర నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో పరిస్థితి ఎప్పటిలాగే ఉంది. త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమ వుతోంది. ఈసారి పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లలో మార్పులు ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బీసీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. గతంలో ఉన్న 27 శాతం బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచాలనే డిమాండ్లు ఉన్నాయి. ఈ క్రమంలో రిజర్వేషన్ల మార్పులు జరిగి, తమకు కూడా అవకాశం వస్తుందనే భావనలో గూడెం గ్రామానికి చెందిన ఆశావహులు ఉన్నారు. తమ గ్రామ పంచాయతీ రిజర్వేషన్ మారుతుందని గ్రామస్థులు గంపెడాశతో ఉన్నారు. రాష్ట్రంలోని పంచాయతీలకు చివరిసారిగా 2019లో ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం 31 జనవరి 2024తో ముగిశాయి.






## త్వరలో ప్రేక్షకుల ముందుకు..

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన ''మంగళవారం'' సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.



### ఊహించని ట్విస్ట్ ఇస్తూ..

## పాయల్ రాజ్‌పుత్ సెక్సువల్ డిజార్డర్ మూవీ

RX-100' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన బ్యూటీ పాయల్ రాజ్‌పుత్. ఈ సినిమాలో నటన, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ హీరోయిన్.. మొదటి చిత్రంతోనే బోల్డ్ బ్యూటీగా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. ఇక ఈ సినిమా అనంతరం అనుకున్నంత రేంజ్‌లో అవకాశాలు రానప్పటికీ వచ్చిన ప్రతి ఆఫర్ అందుకుంటూ.. బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు చేసింది. వాటితో కూడా అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఇక పాయల్ గ్రాఫ్ పడిపోయింది అనుకునే క్రమంలో 'మంగళవారం' సినిమాతో ఎంట్రీ ఇచ్చి మళ్లీ క్రేజ్ తెచ్చుకుంది. సెక్సువల్ డిజార్డర్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి అజయ్ భూపతి దర్శకత్వం వహించగా.. పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటించింది. అలాగే నందిత శ్వేత, అజయ్ ఘోస్, దివ్యా పిళ్లై కీలక పాత్రల్లో నటించి మెప్పించారు. ఇక ఈ సినిమాలో పాయల్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా 'మంగళవారం'తో మరో హిట్టు తన ఖాతాలో వేసుకుందనే చెప్పాలి. ఇక 2023లో చిన్న సినిమాగా వచ్చిన ఈ చిత్రం ఘన విజయాన్ని దక్కించుకోవడంతో.. ఈ మూవీ సీక్వెల్‌ను తెరకెక్కించే పనిలో పడ్డాడట డైరెక్టర్ అజయ్ భూపతి. నెట్టింట వైరల్ అవుతున్న బజ్ ప్రకారం ఇప్పటికే 'మంగళవారం' సినిమాకు సంబంధించి స్క్రిప్ట్ కూడా లాక్ అయిందని, త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని టాలీవుడ్ వర్గాల సమాచారం. పూర్తి క్యాస్టింగ్ వివరాలన్నీ త్వరలో వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తుండగా.. ఊహించని ట్విస్ట్ ఏంటంటే ఈ సీక్వెల్‌లో పాయల్ ప్లేస్‌లో మరో కొత్త హీరోయిన్ నాటించొచ్చని టాక్. మరి ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేవరకు వేచి చూడాల్సి ఉంది.



## కొంపముంచుతున్న ఏఐ

### మాధవన్‌కు అనుష్క ఫోన్

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లిని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లి అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది'' అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. ''మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి.



## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయలు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

## పెళ్లైన రెండు నెలలకే ..

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.







# పక్కా ప్రణాళికతో జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈనెల 10వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడి లు సమన్వయంగా పనిచేసి ఏ ఒక్కరికి విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి, వయసులవారిగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మాత్రలు ఇంటికి ఇవ్వరాదన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత తాగు నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రత్యేక షెడ్యూల్‌ను ఏర్పరుచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందరికీ అందివ్వాలన్నారు. ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగలపై విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10 వ తేదీన మాత్రలు తీసుకొనివారికి 17వ తేదిన మాప్ అప్ డే నిర్వహించి మాత్రలను అందించాలన్నారు. జిల్లాలో దాదాపు 1 లక్షా 96 వేల మంది 1 నుంచి 19 సంవత్సరాల వయసు గలవారు ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లాలో గల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో జరుగుతున్న వైద్య చికిత్సల వివరాలపై అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్, ఖానాపూర్, భైంసా, నర్సాపూర్.జి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లో ఇప్పటివరకు జరిగిన సీజేరియన్, సాధారణ ప్రసవాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలు జరుగుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. సాధారణ కాన్పులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో అవసరమగు వైద్య పరికరాల, సిబ్బంది వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశాలలో డిఎంహెచ్ఓ రాజేందర్, డిఇఓ పి. రామారావు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మెప్మా పిడి సుభాష్, ఏసిడిపిఓ నాగలక్ష్మి, వైద్యాధికారులు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో బంద్ సంపూర్ణం

## స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసిన వ్యాపారులు, వర్తకులు



**జన్నారం, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో అఖిలపక్ష నాయకులు, ప్రజలు నిర్వహిస్తున్న స్వచ్ఛంద బంద్ ప్రశాంతంగా ముగిసింది. కవ్వాల్ అభయారణ్యంలో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని, వాహనాలను నిలిపివేయవద్దని కోరుతూ బుధవారం పట్టణంలో బంద్ చేపట్టారు. ఇందులో వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని దుకాణాలను మూసివేశారు. హెూటళ్లు, కిరాణా, తదితర దుకాణాలు మూతపడ్డాయి. ప్రభుత్వం స్పందించి అటవీ ఆంక్షలను తొలగించాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు.. ప్రధాన రహదారిపై ధర్నా చేయాలని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు, వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు భావించినప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ధర్నాను విరమించుకున్నారు. అటవీ ఆంక్షలతో తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే అటవీ ఆంక్షలు ఎత్తివేసి ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్, దండేపల్లి ఎస్సై కిరణ్ కుమార్, లక్షట్ పేట ఎస్ఐ సతీష్, తమ పోలీసు సిబ్బందితో పహారాకాస్తు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహిళా సంఘాలు

# ఆర్థిక స్వావలంబన పొందాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన పొందాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లా మత్స్య శాఖ ద్వారా రాయితీతో మంజూరైన చేపల సంచార వాహనాన్ని డీఆర్డీఓ దత్తారాంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూత అందిస్తోందని, ఈ పథకంలో క్యాంటీన్లు, మీ సేవ, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల ఫారం, డైరీల నిర్వహణకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్టు పేర్కొన్నారు.

# సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది



## అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం

## వర్గీకరణపై ఆదిలాబాద్‌లో మాదిగల సంబరాలు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

వర్గీకరణ ముప్పై ఏండ్ల పోరాటంలో అనేక మంది ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం కేటగిరీలను విభజించడం హర్షణీయమని మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందాల రాజన్న అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణకు సంబంధించి 1, 2, 3 కేటాగిరిలను విభజించడాన్ని స్వాగతిస్తూ బుధవారం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంద కృష్ణమాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా చందాల రాజన్న మాట్లాడుతూ 30 ఏండ్లుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించారన్నారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కేటాగిరిలను విభజించడం హర్షణీయమన్నారు. ఇందులో మాదిగలకు 9, మాలలకు 5 శాతం ఇచ్చారన్నారు. కానీ 18 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి కేటాగిరిలను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌తో పాటు మంత్రులకు మాదిగల తరపున ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బిక్కి గంగాధర్, అశోక్, సంజయ్, గాలినెల్లి నాగన్న, మల్యాల మనోజ్, నర్కరాందాస్, దయాకర్, నవీన్, సాగర్ పాల్గొన్నారు.



# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

పుస్తకాలు చదివితే జ్ఞానంతో పాటు ఆలోచన శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో మొబైల్ పుస్తక పరిశ్రమ వ్యాన్‌ను ఏర్పాటు చేశారు. దీనికి కలెక్టర్ ముఖ్యఅథితిగా హాజరై వ్యాన్ ను ప్రారంభించారు. అనంతరం అందులోని పుస్తకాలను పరిశీలించి అభినందించారు. అదే విధంగా ఎన్ఆర్ వాసుల తరపున పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు నిత్యం పుస్తకపఠం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జ్ఞానం, ఆలోచన శక్తి పెరగాలంటే నిత్యం పుస్తకాలు చదవాలన్నారు. మహనీయులు, స్వతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర కలిగిన పుస్తకాలు చదివితే ప్రేరణ, గమ్యలను చేరుకునే శక్తి వస్తుందన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా నాలుగు రోజుల పాటు జిల్లాలో పుస్తక ప్రదర్శనతో పాటు అమ్మకాలు చేపడుతుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని వినియోగించుకుంటు మంచి విషయాలను తెలుసుకోవాలన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తు దిశ నిర్దేశం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రణిత, ఎంఈఓ సోమయ్య, లక్ష్మీపూర్ హెచ్ఎం కోరెడ్డి అశోక్, ప్రధానోపాధ్యాయుడు రమేష్ రెడ్డి, సెక్టో రియల్ అధికారి సుజాత్ ఖాన్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడాలి

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్

**ఉట్నూర్, ఫిబ్రవరి 5 (ప్రభాత సమాచారం)**

ఉట్నూరు మండలంలోని లింగోజి తండా, షాంపూ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడమాకి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చేరుకొని తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు మెమొరండం అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ షాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిని చదును చేసి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అదేవిధంగా లింగోజి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 79లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భూ బదలాయింపు చట్టం, పీసా చట్టం ఉన్నప్ప టికీ కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని తక్షణమే వాటిపై చర్యలు తీసుకుని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని



ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అర్క ఓ మేష్, మరప శంభు,ఆత్రం మారుతి,అరక గంగారాం,కనక జైవంతరావు,వెడమ శేఖర్, అర్క విజయ్ కుమార్, ఆరే భీమన్న తదితరులు ఉన్నారు.